ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 29
సంచిక : 29
పేజీలు : 3

శుక్రవారం, ఆగస్టు 29, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **పోలీస్ కమిషనర్ సునీల్ దత్.**
- **వాగులు దాటే ప్రయత్నం చేయవద్దు.**

**టీ మీడియా, ఆగస్టు 28, కొణిజర్ల :**
జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు.బుధవారం కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు.జిల్లాలో రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని ఆన్నారు. ఎవరు కూడా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. మరో రెండు రోజులు పాటు కూడా ఇదే పరిస్థితులు వుండే అవకాశం ఉందని వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో  వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు.అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, కలెక్టర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం ఆందిచాలని సూచించారు. ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు పై బారిగేట్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. అదేవిదంగా ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా మున్నేరు వరద ఉధృతి పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **అత్యవసరమైతే వెంటనే 100 కు ఫోన్ చేయండి**
- **రోహిత్ రాజు ఐపిఎస్**



**టి మీడియా, ఆగస్టు 28 , భద్రాద్రి కొత్తగూడెం:**ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉదృతంగా ప్రవహిస్తున్నది.కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతుందని తెలియజేశారు.అత్యవసరమైతే తప్పు బయటికి రావద్దని సూచించారు.ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయని తెలిపారు.ఉదృతంగా ప్రవహిస్తున్న చెరువులు,వాగులు,వంకల వద్దకు వీడియోల కోసం,సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు.వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఎవరైనా విపత్కర పరిస్థితుల్లో ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి..

- **కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దయాకర్ రెడ్డి**

**టి మీడియా, ఆగస్టు 28 , ఖమ్మం :**



నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామానికి చెందిన సుమారు 60 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ నుంచి  కాంగ్రెస్‌లోకి గురువారం చేరాయి. ఈ చేరికలు మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు, మండల నాయకులు నంబూరి రామారావు ఆధ్వర్యంలో జరిగాయి. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ చేరికల్లో ముఖ్య అతిథిగా  క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై పార్టీలోకి చేరుతున్న వారికి  కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ,రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల పంపిణీ, రూ. 500కే వంట గ్యాస్, ఉచిత కరెంటు వంటి అనేక సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి అనేకమంది కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని  పేర్కొన్నారు. కొత్తగా చేరిన వారికి పార్టీ లో తగిన గౌరవం కల్పిస్తామని చెప్పారు.

# అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-వరద ప్రభావిత ప్రాంతాలలో పరిశీలన**





**టి మీడియా, ఆగస్టు 28 , ఖమ్మం:**
భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చింతకాని మండలం రామకృష్ణాపురం చెరువు అలుగు పారి, ఉధృతితో ప్రవహిస్తున్న ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారి లోని  ధంసలాపురం వద్ద గురువారం వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల రాకపోకలు, ప్రజలు బ్రిడ్జ్ దాటకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మట్లాడుతూఅధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అధికారులు పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ పని చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో వర్షం, వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు 1077, వాట్సాప్ సెల్ నెంబర్ 9063211298 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో స్థానికంగా కురుస్తున్న వర్షాలకు చెరువులు అలుగులు పారే అవకాశం ఉందని, ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించాలని సూచించారు.వర్షాల సమయం కాబట్టి రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ఉప్పొంగిన ఏదులాపురం చెరువు..

**-కాలనీలను ముంచెత్తిన వరద నీరు**



**టీ మీడియా, ఆగస్టు 28,ఖమ్మం రూరల్:** గడిచిన రెండు రోజులుగా ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అనేక గ్రామాల్లో చెరువులు అలుగులు పోస్తున్నాయి. దీంతో పంట పొలాల్లోకి వరద నీరు వచ్చి చేరింది. ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం చెరువు పొంగి ప్రవహించడంతో ఆ ప్రభావం చెరువు దిగువన ఉన్న పలు కాలనీలపై పడింది. బుధవారం రాత్రి ఆకస్మికంగా వరద పెరగడంతో వరంగల్ క్రాస్ రోడ్డు సమీపంలోని శ్రీరామ్ నగర్, అయోధ్య నగర్ కాలనీలకు భారీగా వరద నీరు వచ్చి చేరింది. ఒక్కసారిగా ఇండ్లను వరద నీరు చుట్టుముట్టడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అప్పటికే రాత్రి కావడంతో సహాయక చర్యలకు కొంత ఇబ్బంది ఏర్పడింది. స్థానిక నేతలు కొందరు సకాలంలో స్పందించి జేసీబీల సహాయంతో కాలువను తవ్వించి నీటిని బయటకు పంపే ప్రయత్నం చేశారుగురువారం ఉదయం వరకు సైతం కాలనీలలో వరద నీరు పొంగి ప్రవహించడంతో మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించారు. జేసీబీల సహాయంతో ఎక్కడికి అక్కడ గండ్లు కొట్టించి వరద నీటిని బయటకు పంపే ప్రయత్నం చేశారు. కాగా నెల రోజుల క్రితమే ఎదులాపురం చెరువుకు సంబంధించిన కాల్వ శుభ్రం పనులను మున్సిపాలిటీ చేపట్టింది. సుమారు రూ.10 లక్షల వ్యయంతో కాల్వ శుభ్రం చేసే పనులు చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆరోపించారు. కాల్వ ఆక్రమణకు గురి కావడంతోనే ఇలాంటి పరిస్థితి వస్తుందని, ఇప్పటికైనా మున్సిపల్, సంబంధిత ఇరిగేషన్ అధికారులు దృష్టి సారించి లోతట్టు ప్రాంత ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## బయ్యారంలో కలెక్టర్ విస్తృత పర్యటన



**టీ మీడియా , ఆగస్టు 28 ,మహబూబాబాద్**:జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, గురువారం బయ్యారం మండలంలో విస్తృతంగా పర్యటించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి,లేబర్ రూమ్, వార్డులు, మందుల స్టోర్ గది, ఈడిడి, ఐపి, ఓపీ, సిబ్బంది హాజరు, మందుల స్టాక్ రిజిస్టర్లను, పరిసరాలను పరిశీలించారు.బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని (8) హెల్త్ సబ్ సెంటర్లలో పరిధిలో షెడ్యూలు ప్రకారం వైద్య శిబిరాలు వైద్య కార్యక్రమాలు నిర్వహించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకొని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు, కేంద్రం పరిధిలోని ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ పరిశీలించాలన్నారు.జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) ను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న విద్యా,బోధనలు స్వయంగా పరిశీలించి వారిని అడిగి తెలుసుకున్నారు, పిల్లల యొక్క



## యూరియా కోసం సిపిఐ పోరుబాట

**టి మీడియా, ఆగస్టు 28,పినపాక ప్రతినిధి:**
అశ్వాపురం మండలంలోని రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఐ పోరుబాట చేపట్టింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కమటం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రానికి పంపించాల్సిన యూరియాని వెంటనే పంపించాలని లేకపోతే పెద్ద ఎత్తున రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోరైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కమటం సురేష్, సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయపూడి రాజేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు, మేలపుర సురేందర్ రెడ్డి, కొండపర్తి ప్రసాద్,తెల్లం వెంకటరమణ, దంతాల జగదీష్, కమటం వీరన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, మోతుకూరి బాబురావు, ఎడెల్లి కమలాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి నాగేంద్రబాబు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డిబోయిన వెంకన్న, కొమ్ము రాజు,ముత్తబోయిన వెంకటేశ్వర్లు, కంగాల లక్ష్మయ్య, కనితం ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**టి మీడియా, ఆగస్టు 28,పినపాక ప్రతినిధి:** అశ్వాపురంమండలంలో సుమారు 3 కోట్ల 85 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా తురుమలగూడెం పంచాయతీలో 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేశారు.ఆనందాపురం పంచాయతీలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. మల్లెలమడుగు పంచాయతీలో 16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. రామచంద్రాపురం పంచాయతీలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను, 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనం, 135 లక్షలతో నిర్మించిన హై లెవల్ బ్రిడ్జి %డ% అప్రోచ్ రోడ్డును ప్రారంభించారు. సత్యనారాయణపురంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రామచంద్రాపురం గ్రామపంచాయతీ పరిధిలో 1కోటి 35 లక్షలతో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భూరెడ్డి వెంకటరెడ్డి, తహసిల్దార్ మణిధర్, సిడిపిఓ రేవతి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి'

**టి మీడియా, ఆగస్టు 28 ,బోనకల్లు :**


భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోనకల్లు తాసీల్దార్ మద్దెల రమాదేవి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ.. తుఫాన్ కారణంగా మరో నాలుగు రోజుల వరకు భారీ వర్షాలు కురువనున్నట్లు తెలిపారు. వాతావరణం శాఖ ఇచ్చిన సమాచారం మేరకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. మండల ప్రజలు ఆయా గ్రామాల్లో వర్షాల కారణంగా ఎవరూ బయటకు వెళ్లవద్దన్నారు. వ్యవసాయ పనులు, చేపలు పట్టడం, పశువులు, గొర్రెలను మేపేందుకు తీసుకుని పోవద్దని సూచించారు. అలాగే పాత ఇండ్లలో, కూలిపోయే ఇండ్లలో ఉంటే ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలన్నారు. వాగుల పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

# ప్రజలకు జవాబుదారితనం గా ఉండాలి

**- స్థానికంగా నివాసం ఉండాలి లేకుంటే**

**చర్యలు -సమీక్ష లో ఎమ్మెల్యే కోరం**

**టీ మీడియా ఆగస్టు 28 కామేపల్లి :**
ఇందిరమ్మ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం కామేపల్లి రైతు వేదికలో నిర్వహించిన మండల స్థాయి అధికారుల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని అందుకు గ్రామపంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారులు గ్రామాల్లో నిత్యం పర్యటించాలని ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖల అధికారులు గ్రామాల్లో నివాసం ఉండి వర్షాకాలంలో కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని ఆదేశించారు. లేకుంటే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలని వారికి సలహా సూచనలు ఎప్పటికప్పుడు అందించాలని కోరారు. రైతాంగానికి నాణ్యమైన విద్యుత్ అందించాలని గ్రామాల్లో వినియోగదారులకు పంట పొలాల్లో రైతులకు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ అధికారులు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. చెరువులు, కుంటలు నిండి రైతుల పంట పొలాలు మునిగిపోయాయని అలాంటి వాటిని గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అధికారులు అవగాహన కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో స్వచ్ఛమైన తాగు నీరును అందించడానికి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కృషి చేయాలని అదేవిధంగా ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు చెరువులను పరిశీలించాలని సూచించారు. వర్షాకాలంలో పి ఆర్, ఆర్ అండ్ బి,



హౌసింగ్, ఐకెపి, ఉపాధి హామీ పథకం అధికారంతోపాటు ఇతర అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామిరెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, కామేపల్లి, కొండాయి గూడెం సొసైటీ చైర్మన్లు పుచ్చకాయలు వీరభద్రం, డి హనుమంతరావు, తహసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్, ఎస్సై సాయి కుమార్, కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బావ్ సింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## 30న కొబ్బరి కాయల అమ్మకాని వేలం

**టీ మీడియా, ఆగస్టు 28, సింగరేణి (కారేపల్లి) :**
దసరా సందర్భంగా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి అలయ ప్రాంగణంలో నిర్వహించే జాతరలో కొబ్బరికాయల అమ్మకానికి వేలం పాటను ఈనెల30న నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 26 వ తేదీ నుంచి అక్టోబర్ 6 వరకు 11రోజులు పాటు జరిగే జాతరలో కొబ్బరి కాయలు, పూజసామాగ్రీ అమ్మకాలకు జూల్కె 17, 28, ఈనెల 7వతేదిలలో జరిగిన వేలం పాటలలో పాటదారులు ముందుకు రాలేదు. దీంతో కొబ్బరికాయల వేలం వాయిదావేయటం జరిగిందని తెలిపారు. దీనికి సంబంధించి ఈనెల 30వతేదిన వేలం పాట నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.



## 5న కారేపల్లి పశువుల సంత వేలం

**టీ మీడియా, ఆగస్టు 28,సింగరేణి,(కారేపల్లి) :**
కారేపల్లిలోని పశువుల సంత నిర్వాహణ హక్కులకు సెప్టెంబర్ 5న వేలంపాట నిర్వహించనున్నట్లు శ్రీవేంకటేశ్వరస్వామి(సంత) ఆలయ ఈవో నల్లమోతు శేషయ్య తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కారేపల్లి సంతలో పశువులు, మేకలు, గొర్రెలు, కూరగాయాలు, తాజాపానీయాలు వంటివి క్రయవిక్రయాలు జరుగుతాయన్నారు. సంతలో క్రయ,విక్రయలు జరిపే వారి నుండి ఏడాది పాటు రుసుం వసూలు చేయుటకు హక్కు కల్పనకు వేలం పాటను నిర్వహించటం జరుగుతుందన్నారు. కారేపల్లి దేవాలయ అవరణంలో జరిగే వేలం పాటలో పాల్గొనే వారు షెడ్యూల్ ఫారం కొరకు రూ.500, డిపాజిట్ రూ.50వేలు ఈవో, శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం పేర డీడీ తీయాల్సి ఉంటుందన్నారు. హక్కుదారుడు దేవస్థానం సంత వారు సూచించిన రేట్ల ప్రకారం మాత్రమే రుసుం వసూలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలకు 99892 57240 లను సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇంచార్జీ మూడు మోహన్ చౌహన్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

**టి మీడియా,ఆగస్టు 28 ,ఖమ్మం రూరల్:** ఖమ్మం రూరల్ మండల పరిధిలో పొన్నెకల్ పద్దులపల్లి గ్రామాల మధ్యలో గల ఖమ్మం –సూర్యాపేట ప్రధాన రహదారిపై ప్రమాదం చోటుచేసుకుంది. గురువారం సూర్యాపేట నుంచి ఖమ్మం వస్తున్న ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు ముందుగా ఆగి ఉన్నటువంటి ఓ లారీ కంటైనర్‌ను ఢీకొట్టడంతో బస్సులోని పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ కాలు విరిగినట్లుగా సమాచారం. గాయపడిన ప్రయాణికులను స్థానికుల సహాయంతో పోలీస్ అధికారులు ఖమ్మం ప్రధాన వైద్యశాలకు తరలించారు.

## యూరియా కొరతపై రైతుల ధర్నా

**టి మీడియా, ఆగస్టు 28 ,తొర్రూరు :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో యూరియా కొరతపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం పట్టణంలోని అన్నారం రోడ్డులో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట వందలాది మంది రైతులు గుమికూడారు. యూరియా లేకపోవడంతో భగ్గుమన్న రైతులు ఖమ్మం%-%వరంగల్ జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. దీంతో రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. యూరియాను సమయానికి అందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు ఎప్పుడూ యూరియా కొరత రాలేదని, అవసరమయ్యేంత బస్తాలు సకాలంలో అందించేవారని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఒక్కో రైతుకు కేవలం రెండు బస్తాలకే పరిమితం చేస్తూ, వాటికి నానో యూరియా లింక్ చేసి రైతులపై అదనపు భారాన్ని మోపుతోందని తీవ్రంగా విమర్శించారు. అలాగే తొర్రూరు డివిజన్‌లో ప్రభుత్వ యూరియా సరఫరాను తగ్గించి, ప్రైవేట్ దుకాణాలకు బ్లాక్‌గా విక్రయిస్తున్నారని ఆరోపించారు. రైతులు తమ కష్టసుఖాలు పట్టించుకోని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రైతు సమస్యల పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఘాటుగా విమర్శించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులను అర్థం చేసుకుంటూ పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం జాతీయ రహదారిపై ఏర్పడిన భారీ ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈ ధర్నాలో మాలోత్ యాకన్న, ఉపేందర్, నరసయ్య, ఉప్పలన్న, శ్రీనివాస్ రాజు, గంగాధర్, ముఖేష్, మంజుల, వెంకటమ్మ, లాలు, వీరన్న, సురేష్, మహేష్, ఉపేందర్, మధు తదితర రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వంపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.



## మండపాల వద్ద నిబంధనలు పాటించాలి



**టీ మీడియా,ఆగస్టు 28, ముదిగొండ :** మండలంలో అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద తప్పనిసరి నిబంధనలు పాటించాలి... విగ్రహాలు ఏర్పాటుచేసిన నాటినుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు పాటించాల్సిన నిబంధనలు కలిగిన కరపత్రాలను సిఐ మురళి ఆదేశాలప్రకారం గణేష్ మండపల కమిటీ సభ్యులకు అందజేసిన పోలీస్ సిబ్బంది... కరపత్రాల్లో ఉన్న నిబంధనలను కమిటీ సభ్యులకు వివరించి, నిమజ్జనం అయ్యే వరకు కమిటీ సభ్యులే బాధ్యత వహించాలని సూచించిన ఎస్సై హరిత... కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది.

## స్పీడుగనుల ఏర్పాటు : సీఐ మురళి



**టీ మీడియా,ఆగస్టు 28, ముదిగొండ** :నేషనల్ హైవేపై వాహనదారులు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ముదిగొండ సీఐ ఓ.మురళి తెలిపారు. ఆయన మీడియా ద్వారా వాహనదారులకు సూచనలు చేస్తూ, రహదారి భద్రత అందరి బాధ్యత అని స్పష్టం చేశారు.సీఐ మురళి వివరాల ప్రకారం, వెంకటగిరి క్రాస్ రోడ్డు నుండి కోదాడ క్రాస్ రోడ్ వరకు అతివేగంగా వెళ్ళే వాహనదారులపై భారీ జరిమానాలు విధించే విధంగా స్పీడుగనులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అతివేగం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.లి అదేవిధంగా ఇటీవల కాలంలో నేషనల్ హైవేపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటి పరిష్కారానికి నేషనల్ హైవే అథారిటీ డి.ఈ., సేఫ్టీ అధికారులకు పలు సూచనలు చేసినట్లు సీఐ మురళి తెలిపారు. వీటిపై అధికారులు స్పందించి, అవసరమైన మార్పులు, భద్రతా చర్యలు త్వరలోనే అమలు **చేయనున్నట్లువెల్లడించారు.సీఐమురళిసూచనలువాహనదారులకు:**నిబంధనలకు విరుద్ధంగా అతివేగం, ఓవర్‌టేక్ చేయరాదు.మద్యం సేవించి వాహనం నడపడం పూర్తిగా నిషేధం. హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం తప్పనిసరి.రాత్రి డ్రైవింగ్‌లో వాహన లైట్లు సరిగా వాడాలి.అలసటగా ఉన్నప్పుడు డ్రైవింగ్ చేయకుండా విశ్రాంతి తీసుకోవాలి.వాహనదారుల భద్రత మా బాధ్యత, కానీ ప్రతి ఒక్కరూ రహదారి నియమాలను పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించుకోవచ్చు" అని సీఐ మురళి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై హరిత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రత ప్రమాణాలు పాటించాలి

**-జాగ్రత్తలు వివరించిన లైన్మెన్ రవిశంకర్**



**టీ మీడియా , ఆగస్టు 28,మహబూబాబాద్ :** మహబూబాబాద్ పట్టణంలోని 20 వార్డు లోని మంగళ కాలనీలో కొలువై ఉన్న గణపతి మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆ వార్డు లైన్మెన్ రవిశంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క గణపతి మండపాల దగ్గరికి వెళ్లి ప్రతి ఒక్కరికి విద్యుత్ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగింది అదేవిధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గణపతి ఉత్సవాలు జరుపుకోవాలని ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న విద్యుత్ని సజావుగా వాడుకోవాలని తెలియజేయడం జరిగింది ప్రతి ఒక్క మండపాలు ఖచ్చితమైన జాగ్రత్త పరిమాణాలు తీసుకోవాలిసిందిగా వివరిస్తూ వారికి కరపత్రాన్ని అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బందిమరియు స్థానికులు పాల్గొనడం జరిగింది.

## అప్రమత్తంగా

సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, కార్పోరేటర్ మేడరపు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

### బయ్యారంలో కలెక్టర్ విస్తృత పర్యటన

జ్ఞానాన్ని వెలికి తీయడం కోసం ఉపాధ్యాయులు నూతన పరిజ్ఞానం వినియోగించాలని, విద్యార్థిని,విద్యార్థులు యొక్క మానసిక, ఆరోగ్య, విద్య, అంశాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశుభ్రంగా అందించాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, తరగతి గదులు, కిచెన్ షెడ్ ,డైనింగ్ హాల్, టాయిలెట్స్, పరిసరాలను సాలిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.బయ్యారం – నామాలపాడు రహదారి మధ్యలో ఉన్న లోలెవల్ కాజువే(బ్రిడ్జి)ని సందర్శించి వర్షాలు కురుస్తున్న సందర్భంలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు.ప్రస్తుత వర్షాల నేపథ్యంలో బయ్యారం పెద్ద చెరువును సందర్శించారు. ప్రజలను చేపల వేటకు వెళ్లకుండా చూడాలని, చెరువు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్, స్థానిక తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో, సంబంధిత అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# సమాజహితుడు జడల వెంకటేశ్వర్లు




**సంస్మరణ సభలో వక్తలు**

**టీ మీడియా,ఆగస్టు28, సింగరేణి (కారేపల్లి):** సమాజహితుడు తెలంగాణ ఉద్యమనేత అమరజీవి జడల వెంకటేశ్వర్లు అని వివిధ పార్టీల నాయకులు కొనియాడారు. గురువారం మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నేత జడల వెంకటేశ్వర్లు సంస్మరణ సభ కారేపల్లిలోని జిన్నింగ్ మిల్‌లో జరిగింది. ఈసందర్భంగా జరిగిన సభలో టీజేఎస్ రాష్ట్ర నాయకులు గోపగాని శంకర్‌రావు, అఖిలభారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య యాదవ్ లు అన్నారు. కమ్యూనిజం భావంను బలంగా నమ్మే అమరజీవి జడల వెంకటేశ్వర్లు, తెలంగాణ ఉద్యమంలో ధైర్యంగా ముందుండి పోరాడారన్నారు. కారేపల్లిలో అన్ని వర్గాలను కదిలించి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ సాధించిన తర్వాత కూడా ప్రజా సేవకు అంకితమైన మహా నేత జడల అని అన్నారు. ఆయన లేని లోటు కుటుంబానికే కాక ఈప్రాంత ప్రజలందరికి తీరనిదన్నారు. ఈకార్యక్రమంలో కారేపల్లి, కామేపల్లి సోసైటీ చైర్మన్లు దుగ్గినేని శ్రీనివాసరావు, పుచ్చకాయల వీరభద్రం, న్యాయవాది నర్సింగ్ శ్రీనివసరావు, సీపీఐ(ఎం) నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, కే.నరేంద్ర, తలారి దేవప్రకాశ్, కొత్తూరి రామారావు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నం వీరేందర్, హన్మకొండ రమేష్, ఎస్‌కె.గౌసుద్దీన్, భూక్యా చందు, వికాస్ కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ దేవ్లానాయక్, అడ్డగోడ ఐలయ్య, బానోత్ రాంమ్మూర్తి, మేదరి వీరప్రతాఫ్(టోనీ), మల్లెల నాగేశ్వరరావు, ఆదెర్ల రాములు, బోళ్ల రమేష్, మాస్ లైన్ నాయకులు గుగులోత్ తేజ్యానాయక్, యాదవ్ సంఘం నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్, మలిదు వెంకటేశ్వర్లు యాదవ్ కడారి వెంకట్ యాదవ్, డేగల ఉపేందర్ యాదవ్,పల్లపాటి ఉపేందర్ యాదవ్, టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు రాజేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**నివాళ్లు అర్పించిన ఎంపీ, ఎమ్మెల్సీలు**

జడల వెంకటేశ్వర్లు సంస్మరణ కార్యక్రమానికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధులు హాజరైనారు. జడల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

## ఎత్తయిన వంతెన లు నిర్మించాలి : తాళ్లపల్లి కృష్ణ



**టీ మీడియా ,ఆగస్టు 28 ,కొణిజర్ల :** మండలంలో వరద ప్రవాహం ఎక్కువ ఉన్న వాగులు వద్ద ఎత్తయిన వంతెనలు నిర్మించాలి సిపిఎం పార్టీ జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ డిమాండ్ చేశారు.పల్లిపాడు నుండి ఏనుకూరు వెళ్లే రహదారిలో లాలాపురం తీగల బంజర మధ్య ఉన్న వాగు ,అంజనాపురం జన్నారం మధ్య ఉన్న నిమ్మ వాగు తనికెళ్ల నుండి తుమ్మలపల్లి వెళ్లే దారిలో సవిటిరేవు వాగు పై తక్షణమే ప్రభుత్వం ఎత్తయిన వంతెనలు నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం పార్టీ కొణిజర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం లాలాపురం తీగల బంజారా మధ్య ఉన్న పగడేరు వాగు వద్ద ధర్నా చేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి తాళ్లపల్లి కృష్ణ మాట్లాడుతూ ఈ మార్గాల గుండా నిత్యం అనేకమంది ప్రయాణం చేస్తున్నారని విద్యార్థులు వ్యవసాయ కూలీలు రైతులు వర్షాకాలం వస్తే ఈ రోడ్ల మీద ప్రయాణం చేయాలంటే వాగులు ఉప్పొంగి పోతున్నాయని.వాహనాలు రాకపోకలు నిలిచిపోయి చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రతిసారి వర్షాకాలం వచ్చిందంట వరద ప్రవాహం ఉన్నన్ని రోజులు వాహనదారులకు రైతులు దారి మళ్లించవలసిన పరిస్థితి వస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో ఉన్నటువంటి మంత్రులు చొరవ తీసుకొని ఈ వంతెనలను నిర్మించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఈ సమస్య పరిష్కరించాలంటే తహసీల్దార్ ఎంపీడీవో లకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సుంకర సుధాకర్ , వైరా టౌన్ సిపిఎం పార్టీ సెక్రటరీ చింత నిప్పు చలపతిరావు, వైరా డివిజన్ నాయకులు బోయినపల్లి శ్రీనివాసరావు, కొణిజర్ల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల కుటుంబరావు ,పార్టీ మండల కమిటీ సభ్యులు మోత్కూరి వెంకటేశ్వరావు,అన్నారపు వెంకటేశ్వర్లు , తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయం ఉపాధి అవకాశాలు

**పెంచేలా మోడల్ డెమో ఫామ్**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**టి మీడియా, ఆగస్టు 28,పినపాక ప్రతినిధి:** జిల్లాలో ప్రజలకు అదనపు ఆదాయం , ఉపాధి అవకాశాలు పెంచేలా మోడల్ డెమో ఫామ్ ను రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర గ్రామపంచాయతీ పరిధిలోని కెనాల్ పక్కన ఉన్న నీటిపారుదల శాఖ భూమిలో నూతనంగా ఏర్పాటు చేసే మోడల్ డెమో ఫామ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మోడల్ డెమో ఫామ్ ను ఏ విధంగా అభివృద్ధి చేయాలి అనే దానిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ డెమో ఫామ్ లో కూరగాయల సాగు, మట్టితో ఇటుకల తయారీ యూనిట్, వెదురు మరియు వాక్కాయ కంచె, క్వాయిల్ యూనిట్ షెడ్ మరియు సోలార్ డ్రైవర్ ఏర్పాటు చేయడంతో పాటు మునగ చెట్లు పెంచే విధంగా ప్రణాళికలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ మోడల్ డెమో ఫామ్ ద్వారా రైతులకు మాత్రమే కాకుండా మహిళలకు కూడా ఉపాధి అవకాశాలు కలగడం, సరికొత్త వ్యవసాయ పద్ధతులు పరిచయం కావడం ద్వారా అదనపు ఆదాయ వనరులు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తహ సిల్దార్ బి ఎన్ ప్రసాద్, ఆర్ ఐ నరసింహారావు, ఎస్సార్ఎల్పి ఏఈ సందీప్, ఎంపీఓ బాలయ్య, ఏపీఓ విజయలక్ష్మి, ఏపీఎం హేమంతిని, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగార్జున, పంచాయితీ కార్యదర్శి భవాని తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాష

1 ఆ.వె.
వ్యావహారికముగ పలుకుబడుల భాష
వెలుగు నిచ్చునట్టి తెలుగు భాష
సవర జనులకు లిపి చక్కగా జేసెను
ఉగ్గుపాలనుండి ఉద్భవించు !
2 ఆ.వె.
అమ్మభాష అక్షి అన్యభాషద్దము
రెంటిమధ్య తేడ రెట్లుగలదు
కళ్ళజోడు కన్న కళ్ళు ముఖ్యము గదా
పున్నమి నెలవంటి పూర్ణభాష !
3 ఆ.వె.
అక్షరాలతోటి ఆడిరి కవులంత
అన్ని ప్రక్రియలను అనుసరించి
సాము గరిడిజేయు సాహిత్యమందున
మహిమ గలిగినట్టి మాతృభాష !
4 ఆ.వె.
అవని యందు లేదు అవధాన ప్రక్రియ
తెలుగు వాడి సొత్తు తేట తెలుగు
అష్ట,శత,సహస్ర అవధానములతోటి
రాయలేలునాడు రాటుదేలె !
5 ఆ.వె.
అన్యభాషలెన్ని అభ్యసించిన గాని
మాతృభాష నెపుడు మరువబోకు
అమ్మపిలుపు గదర కొమ్మ కోయిల వలె
మల్లిపువ్వు సొగసు తల్లి మనసు !

తెలుగు భాషా దినోత్సవం
సందర్భంగా.....

**కోట పెంటయ్య**
**విశ్రాంత భాషోపాధ్యాయులు**
**కారేపల్లి, ఖమ్మం జిల్లా.9014977041**

## విద్యుత్ అమరుల స్ఫూర్తిని ముందుకు వామపక్షాల నివాళులు

**టీ మీడియా, ఆగస్టు 28,ఖమ్మం :** బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన విద్యుత్ అమరవీరులకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. 2000 సం.లో విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా బషీర్‌బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరులకు వారి 25వ, వర్ధంతి సందర్భంగా సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన రామకృష్ణ స్థూపం వద్ద జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ (ఎం.ఎల్.) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సి.వై.పుల్లయ్య మాట్లాడుతూ, ఆనాడు చంద్రబాబు నాయుడు విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకురావటానికి ప్రయత్నిస్తే విద్యుత్ రంగం ప్రభుత్వ రంగంలోనే ఉండాలి, ప్రైవేటీకరించొద్దని డిమాండ్ చేస్తూ ఆనాడు 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాటం చేశామన్నారు. ఆనాటి పోరాటం, విద్యుత్ అమరవీరుల త్యాగాల వల్ల రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు క్రాస్ సబ్సిడీని పాలకులు ఇస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల జాబితాలోని విద్యుత్‌ను లాగేసుకొని సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. జి.ఎస్.టి.తో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిమీద దెబ్బ కొట్టారని వారు విమర్శించారు. 25 ఏండ్లు గడుస్తున్నా ఆనాటి విద్యుత్ పోరాట దృశ్యాలు కండ్ల ముందే మెదలాడుతున్నాయని అన్నారు. ఆనాటి ఘటన యాదృచ్ఛికమైనది కాదని, ప్రభుత్వ విధానాలకు సంబంధించినదని చెప్పారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండు సురేష్, జిల్లా నాయకులు జానీమియా, శింగు నర్సింహారావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు ఉన్నారు.